## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల | బుధవారం 26 మార్చి 2025 | పేజీలు : 5 వెల : 2.00




## కరీంనగర్‌కు బీటెక్, లా కాలేజ్ మంజూరు

# డిప్యూటీ సీఎం భట్టికి సన్మానం



తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇంజినీరింగ్ కాలేజ్, కరీంనగర్‌లో లా కాలేజ్ మంజూరు చేస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడిన విషయం తెలిసిందే. దీంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, శాతవాహన యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన్ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## శ్రీశైలంలో విపరీతమైన రద్దీ

# శివయ్య దర్శనానికి 6 గంటల సమయం




శ్రీ శైల క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. కర్ణాటక, మహారాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి సైతం భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. కన్నడ భక్తులతో శ్రీగిరి క్షేత్రం నిండిపోయింది. తెల్లవారు జామున వేకువజామున్నే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు మల్లన్న దర్శనానికి బారులు తీరారు. కన్నడ భక్తుల రద్దీతో ఉచిత,శీఘ్ర, అతిశీఘ్ర, స్పర్శ దర్శన క్యూలైన్లు నిండిపోయాయి. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మార్చి 27వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు శ్రీశై లంలో ఉగాది మహోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని కన్నడ భక్తుల సౌకర్యార్థం ఈ నెల 17వ తేదీ నుంచి 26వ తేదీ వరకు విడతల వారీగా మల్లన్న స్పర్శదర్శనాన్ని కల్పిస్తున్నారు. దీంతో కన్నడ భక్తులు మల్లన్న స్పర్శదర్శనం చేసుకునేందుకు బారులు తీరుతున్నారు.


## మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## హైదరాబాద్ లో ఫ్లైఓవర్ పై నుంచి దూకి


# ఈ యువతి ఆత్మహత్య




హైదరాబాద్ నడ్డి రోడ్డుపై ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్నది. హైదరాబాద్ సిటీలో ఇటీవలే కొత్తగా ఓపెన్ అయిన పాతబస్తీలోని దబీర్ పూర్ ఫ్లై ఓవర్ పై నుంచి దూకింది. 50 అడుగుల ఎత్తు నుంచి కింద రోడ్డుపైకి దూకటంతో స్పాట్ లోనే చనిపోయింది ఆ వివాహిత. ఆమె పేరు తాహనజర్ అని గుర్తించారు పోలీసులు. పూర్తి వివరాల్లోకి వెళితే. హైదరాబాద్ లో మంగళవారం ( మార్చి 25 ) తెల్లవారుజామున ఘోరం జరిగింది.. నగరవాసులంతా అప్పుడప్పుడే నిద్రలేస్తున్న సమయంలో.. పాపం ఏం కష్టం వచ్చిందో ఏమో ఓ వివాహిత ఫ్లైఓవర్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. హైదరాబాద్ పాతబస్తీలో చోటు చేసుకుంది ఈ ఘటన..స్థానిక దబీర్ పూర ఫ్లైఓవర్ పైనుంచి దూకి తాహనజర్ అనే వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. మంగళవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. స్థానికులు సమాచారం అందించడంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మహిళ మృతికి కుటుంబ కలహాలేమైన కారణమా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## జీహెచ్ఎంసీ, హైడ్రా కీలక నిర్ణయం

# రెండు కమిటీల ఏర్పాటు




అగ్ని ప్రమాదాలు, వర్షాకాలంలో ఎదురయ్యే వరద ముంపు నివారణకు పరిష్కారంపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైడ్రా ప్రత్యేకంగా దృష్టి సారించాయి. వరద ముంపుతోపాటు అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశమైన హైడ్రా, జీహెచ్ఎంసీ కమిషనర్లు రంగనాథ్, ఇలంబర్తి.. వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలు, అగ్నిప్రమాదాల నివారణపై సమీక్షించారు. అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక శాఖతో పాటు హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, వర్షాకాలంలో వరద ముంపు నివారణతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసేందుకు ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో మరో కమిటీ వేయాలని కమిషనర్లు నిర్ణయించారు. ఈ రెండు కమిటీలు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారుల సమన్వయంతో సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాయని పేర్కొన్నారు.

## తెలంగాణలో నేడు ఉష్ణోగ్రతలు

# పెరిగే అవకాశం



తెలంగాణలో బుధవారం రోజున పొడి వాతావరణం నెలకొంటుందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. బుధవారం నుంచి 2, 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక మంగళవారం రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. ఆదిలాబాద్‌లో అత్యధికంగా 38.3 డిగ్రీలు, భద్రాచలం 38, నిజామాబాద్ 37.3, ఖమ్మం 36.6 డిగ్రీలు, నల్గొండ 36, హైదరాబాద్ 33.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వివరించింది.

## ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**–చలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందనీయం ు గజ్వేల్ సిఐ సైదా ..**

**గజ్వేల్ మార్చి 25(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని గజ్వేల్ సీఐ సైదా అన్నారు. మంగళవారం ధర్మారెడ్డిపల్లి లో అదే గ్రామానికి చెందిన ప్రగతి యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ సైదా, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ముందుకు రావడం అభినందనీయం అని ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని,నిత్యం పరిసర గ్రామాల నుంచి వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలి వేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు యువత చెడు అలవాట్లకు పోకుండా గ్రామభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారు సూచించారు అందరూ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి ఎన్నో గ్రామభివృధి కీ ఉపయోగపడు సామాజిక కార్యక్రమాలు చేస్తూ ముందికు సాగుతున్న ప్రగతి యూత్ అసోసియేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షణ



**–భక్తులకు ఏకాదశి శు భాకాంక్షలు తెలిపిన ఆలయ వ్యవస్థావక ధర్మకర్త మానేవల్లి రామారావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు ఉదయం ఆలయ ప్రధాన ద్వారం అనంతరం స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శ్రవణా నక్షత్రం సందర్భంగా సుమారు 350 మంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామాలను పటిస్తూ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది కల్పించారు. గిరి ప్రదక్షణలో పాల్గొనుచున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా మంచినీటి సదుపాయాలు మజ్జిగ వంటివి పంపిణీ చేశారు. ఎండల దృశ భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లను ఏర్పాటు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్నాకర్త మానేపల్లి రామారావు తెలిపారు. భక్తుల దర్శనం అనంతరం స్వామి వారి ఏకాదశి సందర్భంగా లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## కూలీలతో వెళ్తున్న ట్రాలీ బోల్తా పదిమందికి తీవ్ర గాయాలు



**–క్షత గాత్రులను పరామర్శించిన. జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా. ఉపాధ్యక్షులు, తేళ్ళ వెంకటరెడ్డి..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మర్చి 25(మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం (బేతాళపాడు) గ్రామంలో ఉదయం బేతాళపాడు బ్రిడ్జి వద్ద కూలి పనికి వెళ్తున్నా గ్రామస్తులు సుమారు 30 మంది ఆటో ట్రాలీ ప్రయాణిస్తున్నారు. అట్టి ట్రాలీ పల్టీ కొట్టి బ్రిడ్జి మీద నుంచి కింద పడిపోయింది క్షతగాత్రులందరినీ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కొంతమంది పరిస్థితి విషమంగా ఉండడం, చేతులు విరగడం, స్వల్ప గాయాలు కావడంతో విషయం స్థానిక,వైరా నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు మాలోతు రాందాస్ నాయక్ కి,సమాచారం అందించిన వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లకి ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించవలసిందిగా కోరడం జరిగింది, స్థానిక పెద్దలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, క్షతగాత్రులు దగ్గరకు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,ఒబిసి మండల అధ్యక్షులు ఆర్కే నాయుడు ,మెంతుల కృష్ణ, మిరియాల కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, చలమల నరసింహారావు, గూగులోతు రాంబాబు,మహేష్, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, బొడ్డు మల్లికార్జున్, పుప్పాల నరసింహారావు,కోరం నానయ్య, గూగుల్ బాసి, మల్లికార్జున్, గ్రామస్తులు, పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ప్రైమరీ హెల్త్ సెంటర్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**–డాక్టర్లు సమయ పాలన పాటించాలి..లేనియెడల చర్యలు తప్పవు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ ను మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సమయ పాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించడం జరిగింది. ప్రతిరోజు నిర్వహించే ఓపి ని తనికీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన వారిని ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని సిబ్బందికి హెచ్చరించారు. హాస్పిటల్ లో మార్పు కనిపిస్తుంది..ఇంక మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. గర్భిణి స్త్రీ ని డెలివరీ కి గవర్నమెంట్ ఆసుపత్రికి పంపించాలని వైద్యులకు సూచించారు.

## ఎర్రరాయి అక్రమ తరలింపును అడ్డుకున్న పోలీసులు




**జహీరాబాద్, మార్చి 25 (మన వార్తా):** అక్రమంగా తరలిస్తున్న ఎర్రరాయిని ట్రాక్టర్ ను హద్నూర్ పోలీసులు అడ్డుకున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం హద్నూర్ సబ్ ఇన్స్పెక్టర్ చల్లా రాజశేఖర్ విధినిర్వహణలో భాగంగా తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. గణేష్ పూర్ గ్రామం నుండి వస్తున్న కెఎ 38 టి 6704 నంబరు గల ట్రాక్టర్ లో ఎర్ర రాయిని తరలిస్తుండగా ఎస్ఐ అడ్డుకున్నారు. ఎర్రరాయి తరలింపుకు సంబంధించిన ధ్రువపత్రాల సమాచారం కొరకు ట్రాక్టర్ డ్రైవర్ ను అడిగారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో, ఎర్రరాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి, ఎర్రరాయిని తరలిస్తున్న ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చట్టపరమైన చర్యల నిమిత్తం న్యాల్కల్ మండల తహసీల్దారు కు సమాచారం ఇచ్చి, ట్రాక్టర్ ను అప్పగించినట్లు ఎస్ఐ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎప్రిల్ చివరి మాసం వరకు ఆయకట్టుకు సాగు నీరందించాలి



**శంకరపట్నం:మార్చి25(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ఎప్రిల్ నెల చివరి మాసం వరకు ఆయకట్టుకు సాగు నీరందించాలని తాడికల్ ఎస్సారెస్పీ డీఈ కార్యాలయంలో మంగళవారం కేశవపట్నం రైతులు వినతిపత్రం అందించారు. ఎస్సారెస్పీ అధికారులు మార్చి 31 వరకు దిగువ ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని డిక్లేర్ చేసినందున,ఇప్పుడు వరి పొలాలు పొట్ట దశలో ఉన్నాయని పంటలు చివరివరకు పండాలంటే ఎప్రిల్ చివరి మాసం వరకు ఆయకట్టుకు సాగునీరు అందించి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమార్,తిరుపతి,సమ్మయ్య,తిరుపతి ఉన్నారు.

## భజన మండలి సభ్యులకు దుస్తులు అందజేత..



**ఇల్లంతకుంట మార్చి 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామానికి చెందిన సరస్వతి భజన మండలి సభ్యులకు ప్రముఖ పురోహితులు శ్రీ గంగాధర క్షేత్ర వ్యవస్థాపకులు మూగు నాగరాజు శర్మ భజన మండలికి చెందిన 13 మంది సభ్యులకు తెల్లా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి భజన మండలి సభ్యులు వికృతి రవి,గరిగే లక్ష్మణ్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన వైష్ణవి..



**ఇల్లంతకుంట మార్చి 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలోని ఆదర్శ పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న వైష్ణవి వికారాబాద్ జిల్లాలో జరిగినటువంటి 34వ రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన బీహార్ రాష్ట్రంలో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి.గంగాధర్ తెలియజేశారు. ఇట్టి క్రీడోత్సవాలు పయ్యావుల వైష్ణవి ఈనెల 27 నుండి 30 వరకు బీహార్ రాష్ట్రంలో జరుగుతాయని అన్నారు. ఈ ఎంపిక పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,చీఫ్ ప్యాట్రన్ కేకే మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ చొప్పదండి ప్రకాష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు,సిహెచ్ సంపత్ రావు,అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి,ఉపాధ్యక్షులు బొడ్డు రాములు,సెక్రటరీ శృంగారపు తిరుపతి,కోశాధికారి దేవత ప్రభాకర్, పేట ప్రెసిడెంట్ బి.అనిల్ గౌడ్, సెక్రటరీ దేవిడ్సన్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నర్ర శ్రీనివాస్ రెడ్డి,సాన బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ జి.గంగాధర్,వ్యాయామ ఉపాధ్యాయుడు మామిడి శ్రీను అభినందనలు తెలియజేశారు. మహబూబ్నగర్ జిల్లాలో జరిగినటువంటి 34వ రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచి బీహార్లో జాతీయస్థాయిలో పాల్గొంటున్నట్టు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గాదె స్వప్న,ఉపాధ్యాయులు స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మండల మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి



ఆశాలకు గౌరవ వేతనంగా రూ.18 వేలు ఇవ్వాలి సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం బూర్గంపాడు/మనవార్త:వైద్య రంగంలో ఆశాలు గ్రామాలకు వెన్నెముక, వారి కష్టానికి పెద్ద పీట వేస్తామని గొప్పగా పొగడిన ప్రభుత్వాలు ఆశాలను అరెస్టు చేయించడం నిర్బంధించడం సరికాదని, ఆశాలపై రాష్ట్ర ప్రభు త్వం నిర్లక్ష్యం వీడాలని సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం అన్నారు. బూర్గంపాడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మంగవారం రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తోనిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాండవుల రామనాథం మాట్లాడుతూ ఆశాల సమస్యలపై చలో హైదరాబాద్ కమీషనర్ కార్యాలయం ముట్టడిలో ఆశాలను అక్రమ అరెస్టు చేశారని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశాలకు గౌరవ వేతనం రూ.18 వేలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్న ఆశాలపై అడుగడుగు ఆంక్షలు విధిస్తూ బస్టాండ్, రైల్వే, స్టేషన్లలో అరెస్ట్ చేసి నిర్బంధించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఆశా లపై నిర్లక్ష్యం వీడి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి కెవిపి ఎస్.మండల కన్వీనర్ రాయల్ వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఈ తారా దేవి, ఎం.నాగమణి, టి. రత్న కుమారి, కే పార్వతి, పి చిట్టెమ్మ, జి.తిరుపతమ్మ, బి భారతి,జి నాగేశ్వరి, డిబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు తహశీల్దార్ కార్యాలయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా లెక్టర్ హనుమంతరావు మంగళవారం రోజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తాహశీల్దార్ మరియు ఎంపీడీఓ , మున్సిపల్ కమిషనర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధరణిలో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధరణి పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్ లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలి. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను త్వరగా ఎంక్వయిరీ చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యత తర్వాత పూర్తి చేయాలని , ఇండ్లలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బందితో ఎల్ ఆర్ స్ పై సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎల్ ఆర్ స్ ని వేగవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు.

# ఉపాధి హామీ కూలి మృతి



**జహీరాబాద్, మార్చి 25 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో మహిళ కూలి మృతి చెందిన సంఘటన ఝరాసంగం మండలంలో చోటుచేసుకున్నది. ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామానికి చెందిన చాంద్ బి అనే మహిళ ఉపాధి హామీ పని ముగించుకొని తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో కుప్పకూలి పడిపోయి అక్కడికక్కడే మరణించింది. తోటి కూలీలు ఆమె మరణ వార్తను మండల అభివృద్ధి అధికారి సుధాకర్, ఏపీఓ రాజకుమార్, పంచాయతీ కార్యదర్శి స్వప్నకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ వసంత్ అధికారులతో కలిసి మృతదేహాన్ని బాధిత బంధువులకు అప్పగించారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిసింది.

## కాంగ్రెస్ పార్టీ ఇఫ్తార్ విందును విజయవంతం చేయండి

**మార్చ్ 25 మన వార్తా ప్రతినిధి**

**–కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్...**



కల్వకుర్తి పట్టణ ముస్లిం మైనార్టీ సోదరులకు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం బుధవారం రోజు సాయంత్రం 6:35 తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుఆత్మీయతమతసామరస్యానికి ప్రతీకఅని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు.కల్వకుర్తి పట్టణంలోని అబూబకర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి.కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి.రాష్ట్ర ఇన్చార్జి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు చల్లా వంశీ చంద్ర రెడ్డి.పాల్గొనడం జరుగుతుందని అన్నారు. సామూహిక (నమాజ్) ప్రార్థన అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఆల్పా హారాలు తినిపించిఉపవాసదీక్ష విరమింప జేసరనీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు భారీ మొత్తంలో పాల్గొనాలని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**జహీరాబాద్, మార్చి 25 (మన వార్తా):** రోడ్డు పక్కన మాట్లాడుతుండగా దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ యం కాశీనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలుపిన వివరాల ప్రకారం జహీరాబాద్ నివాసుడైన పిర్యాదుదారు సయ్యద్ ఎజాజ్ తండ్రి సయ్యద్ అఫ్జల్ వృత్తి న్యాయవాది పట్టణంలోని ఢిల్లీ కిరాణా స్టోర్ ముందు రోడ్డు ప్రక్కన తన క్లయింట్ అయిన సయ్యద్ వసీం తో మాట్లాడుతుండగా యండి గౌస్ ఖురైసి తండ్రి షరీఫ్ ఖురైసీ నివాసం జహీరాబాద్ అనే అతను అక్కడికి వచ్చి క్లయింట్ కు చెంప పై, చెవి పై చేతితో కొట్టాడు. కేసు విత్ డ్రా చేసుకోక పోతే చంపుతానని, రాళ్ళతో దాడి చెయ్యడానికి ప్రయత్నించాడు. ఇట్టి విషయంలో కేసు నమోదు చేసి, నిందితుడిని రిమాండు కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## బెజిట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండండి



**–కన్నాయిగూడెం మండల ప్రజలకు, యువకులకు స్థానిక ఎస్సై ఇనిగాల వెంకటేష్ సూచన...**

**ములుగు మార్చి 25 (మనవార్త)** కష్టం లేకుండా డబ్బులు సంపాదించవచ్చు అని బెట్టింగ్ యాప్ లకు మొగ్గ చూపి ప్రాణాలు పోగొట్టువద్దు.బెట్టింగ్ యాప్ లా పట్ల జాగ్రత్తగా ఉండాలని కన్నాయిగూడెం మండల ప్రజలకు ఎస్సై ఇనిగాల వెంకటేష్ తెలియజేసారు.ఈ సందర్భంగా ఎస్సై ప్రజలను, ముఖ్యంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం ఐపియల్ సమయంలో విపరీతంగా ఒకరి చేతుల నుండి మరొకరి చేతిలోకి, ఒకరి ఫోన్ నుండి ఇంకొకరి ఫోన్ లోకి విపరీతంగా డబ్బులు మారుతున్నాయి,ఎవరో ఒక్కరూ బెట్టింగ్ యాప్ లా ద్వారా డబ్బులు గెలుచుకున్నారని వెర్రితనంగా మీరు ఆ వలలో చిక్కుకోకండి,ఆన్లైన్ బెట్టింగ్స్ యాప్ లో యువత బెట్టింగ్ ఆడి ప్రాణాలు పోగొట్టుకోవడం మన కళ్ళముందే జరుగుతుంది.రోజు చూస్తూనే ఉన్నాం అటువంటి సంఘటనలు మన మండల పరిధిలో జరగకుండా చూడవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉంది ముఖ్యంగా యువత తల్లితండ్రులపై ఎక్కువగా ఉంది అవసరాన్ని మించి పిల్లలకు డబ్బులు ఇవ్వకూడదు ఈ బెట్టింగ్ మహమ్మారి వలలో చిక్కుకొని ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి కాబట్టి మండలంలోని యువత ఈ బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలని కన్నాయిగూడెం మండలం స్థానిక ఎస్సై ఇనిగాల వెంకటేష్ తెలిపారు.

## ప్రతి నిరుద్యోగికి అండగా ఉండి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా



**–టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..**

కల్వకుర్తి పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. నిరుద్యోగ యువతకు సమాజం మనకు ఏమి ఇచ్చింది అని కాకుండా సమాజానికి మనం ఏం ఇవ్వగలమనె ఆలోచనతో పనిచేస్తూ ఐక్యత ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పననే ధ్యేయంగా ముందుకు వెళుతున్నానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి ప్రాంతంలోని 2500 నిరుద్యోగ యువతీ యువకులు తమ పేర్లను నమోదుచేసుకున్నారు. 68 కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళా కార్యక్రమానికి హాజరయ్యారు. 230 మందికి తక్షణమే నియామకం చేసుకుంటూ పత్రాలు జారీ చేశారు. మరో రెండు వందల మందికి ఉపాధి కల్పించే ప్రక్రియ కొనసాగుతుంది. ఈ సందర్భంగా యువతీ యువకులను ఉద్దేశించి రాఘవేందర్ రెడ్డి మాట్లాడారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు తన వంతు సహకారం అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గం లోని దాదాపు పదివేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళిక రచించి ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. నిరంతరంగా యువతకు ఉపాధి కల్పించాలని ఆలోచనతోనే పనిచేస్తున్నానన్నారు. కల్వకుర్తి ప్రాంత యువత కోసం ప్రతి సంవత్సరం జాబ్ మేళా కార్యక్రమాన్ని కొనసాగిస్తామని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు చెప్పారు. ఫౌండేషన్ గౌర అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సుభాషిని లు జ్యోతి ప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు ఇతర సంఖ్యలో యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో న్యాయం చేయాలని కలెక్టర్ ఎదుట ఓ దళితుడి ఆవేదన



**–పేరుకే ప్రజావాణి మాత్రమేనని,ప్రజలకు అధికారులు జవాబుదారీగా ఉండటం లేదని,అసహనం వ్యక్త చేసిన భూమి కోల్పోయిన బాధితుడు..**

**ములుగు మార్చి 25 మనవార్త**

ములుగు మండలం, కాసిందేవిపేట గ్రామానికి చెందిన కవ్వంపెల్లి స్వప్న,వైఫ్ ఆఫ్ అనిల్ కుమార్ లకు అత్తగారు బండారుపల్లి గ్రామానికి చెందిన మాసపాక బిక్షపతి కూతురికి పసుపు కుంకుమల కింద,348 సర్వే నంబర్ గల భూమిలో ఎకరం 10 గుంటలలో గిఫ్ట్ కింద 26 గుంటలు ఇవ్వనైనది.ఇట్టి భూమిలో గత ప్రభుత్వం ఐటీడీఏ,జి సిసి పెట్రోల్ బంకునకు తీసుకొనగా,అట్టి భూమి గురించి రెండు, మూడు సంవత్సరాల నుండి ప్రజావాణిలో మొర పెట్టుకున్నప్పటికీ గత కలెక్టర్ గారు ఫ్లాటు, ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ న్యాయం జరగట్లేదని, ఇట్టి విషయాన్ని స్థానిక మంత్రి ధనసరి ( అనసూయ ) సీతక్క దృష్టికి కూడా తీసుకెళ్లగా, వీరికి న్యాయం చేయండి అని కలెక్టర్ కు రాసినప్పటికీ జాప్యం చేస్తున్నారని, ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి కానీ, అధికారులు వస్తున్నారు పోతున్నారు గానీ మాకు న్యాయం జరగట్లేదు అని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ భూ సమస్యల గురించి సమావేశం జరిగినప్పుడు కమిషన్ చైర్మన్ గారి ఎదుట విన్నవించుకోగా, వీరికి సత్వరమే న్యాయం చేయాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినప్పటి కూడా న్యాయం జరగడం లేదని వాపోయారు.ఆ బంకు పక్కన ఖాళీ స్థలం మాకు ఇప్పించాలని వేడుకున్నప్పటికీ,ఆ స్థలం ఖాళీగా ఉండడంతో బొచ్చు సమ్మయ్య నర్సాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి గత ములుగు సబ్ రిజిస్టర్ తస్లీమా ఉన్నప్పుడు నకిలీ డాక్యుమెంలను సృష్టించుకుని ఆ డాక్యుమెంట్లో తేదీ తప్పు పడగా దీనిపై మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్య బొచ్చు సమయ్యపై ములుగు ఆర్డిఓ, కలెక్టర్లకు ఫిర్యాదు చేయగా అతను రౌడీ షీటర్లను పెట్టిచ్చి మొగుళ్ళ భద్రయ్య పై దాడి చేయించగా, బొచ్చు సమ్మయ్య పై కేసు నమోదు అయి,జైలుకు పోయిన సందర్భాలు కూడా జరిగాయి.కావున భూ కబ్జాకు గురి చేస్తున్నా బొచ్చు సమ్మయ్య పై చట్టపరమైన చర్య తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఎదుట తెలియజేశాడు. సత్వరమే మాకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

## ప్రభుత్వ విప్ ఆయిలయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా మండల రేషన్ డీలర్లు



**–రేషన్ డీలర్ల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడినందుకు విప్ ను సన్మానించిన రేషన్ డీలర్లు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్యను మంగళవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కారించడం జరిగింది. తెలంగాణ అసెంబ్లీలో రేషన్ డీలర్ల సమస్యల గురించి మాట్లాడిన విప్ బీర్ల ఆయిలయ్యకు యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎలుగల రాజన్న ఆధ్వర్యంలో తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకరన్న ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మొగలిపాక రమేష్ , జిల్లా గౌరవ అధ్యక్షులు మన్య యాదగిరి , భువనగిరి నియోజకవర్గ , మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గంగాదేవి మహేష్ , తుర్కపల్లి మండలం , మోత్కూర్ మండలం , ఆత్మకూర్ మండలం , రామన్నపేట మండలం , గుండాల మండలం , ఆలేరు మండలం , యాదగిరిగుట్ట మండల అధ్యక్షులతో పాటు వివిధ మండలాల నుండి వచ్చిన రేషన్ డీలర్లు కూడా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్యకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.

## జర్నలిస్టులు చేస్తున్న వంట వార్పు ఉద్యమానికి బిఆర్ఎస్ పార్టీ

# తరపున తన సంపూర్ణ మద్దతు తెలిపిన మాజీ మంత్రి వనమా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 25 ( మనవార్త ప్రతినిధి )**

బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలోనే జర్నలిస్టులకు ఉచితంగా స్థలాన్ని మంజూరు చేసింది : మాజీ మంత్రి వనమా కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల న్యాయమైన కోరిక ఉచిత ఇంటి స్థలాలను వెంటనే కేటాయించాలి : మాజీ మంత్రి వనమా.కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు స్థలం కేటాయించుకుంటే జర్నలిస్టులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం : మాజీ మంత్రి వనమ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఉద్యమంలో భాగంగా బస్టాండ్ సెంటర్లో జర్నలిస్టు వంట వార్పు కార్యక్రమనికి విచ్చేసి తన సంపూర్ణ మద్దతు తెలియజేసిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ వనమా వెంకటేశ్వరరావు ఈయొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ .మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి, మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా,మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, రుక్మాందర్ బండారి, వేముల ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్వాల సత్యం, సత్యనారాయణ (సంపు), అడ్వకేట్ సాదిక్, నవతన్, నాగబాబు, నిజం,శివ, జానీ, కరాటే శీను, మునిలా, తూంపూరు ప్రసాద్, వినోద్, తొగర రాజశేఖర్, దూడల కిరణ్, సురేందర్, ఆవు నూరి చంద్రయ్య, పల్లెపు రాజు బొమ్మిడి రమాకాంత్, బుందుగల శ్రీధర్, కొయ్యాడ శీను, లచ్చిరం, కంచర్ల రామారావు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట నష్టంపై సమీక్షా సమావేశం




**ములుగు మార్చి 25 మనవార్త**

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివాసి గిరిజన వ్యవసాయ క్షేత్రాలలో మొక్కజొన్న విత్తన పంట వైఫల్యము పై తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి,తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, మెంబెర్స్ రాములు నాయక్, రాం రెడ్డి, గంగాధర్, నరసింహ రెడ్డి, వెంకన్న యాదవ్ లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ నేటి వరకు ఇట్టి విషయంలో జరిగిన పురోగతిని వివరిస్తూ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము మొక్కజొన్న విత్తన పంట వైఫల్య సంఘటన దృష్టికి వచ్చిన వెంటనే క్షేత్రస్థాయిలో మొక్కజొన్న ఆకులు, కంకులు యొక్క శాంపిల్స్ సేకరించి డిఎన్ఏ ఫింగర్ ప్రింట్ ల్యాబ్ హైదరాబాద్ కి పంపించడం జరిగిందని,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారము మార్చి 12, 13వ తేదీలలో సీడ్ సర్టిఫికేషన్ ఏజెన్సీకి సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వారి నివేదికను మంత్రి కి సమర్పించి యున్నారని, డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు దిలీప్ కుమార్ అధ్యక్షతన క్షేత్రస్థాయిలో పర్యటించి మొక్కజొన్న ఉత్పాదకత ఎందుకు తగ్గిందనే కోణంలో విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించి ఉన్నారని, అదేవిధంగా జిల్లా కలెక్టర్ సూచనలు ప్రకారము డిఏఓ, ఆర్డీవో లతో ఒక ప్రత్యేక కమిటీ వేసి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం అయినదని,ఈ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ విస్తీర్ణాధికారి ద్వారా మొక్కజొన్న విత్తన పంట క్షేత్రాలను సందర్శించి 959 మంది రైతులు 2168 ఎకరాల విస్తీర్ణంలో రైతులు నష్టపోయారని నివేదించి ఉన్నారు.తదుపరి రైతు ప్రతినిధులు మరియు కంపెనీ ప్రతినిధులు ఆర్గనైజర్ లతో ఆర్డీవో గారి ఆధ్వర్యంలో సమావేశము ఏర్పాటు చేసి కంపెనీ ప్రతినిధులు నష్టపరిహారం చెల్లించు విషయంలో ప్రాథమిక అంగీకారం దిశగా చర్యలు చేపట్టడం జరిగిందని, దీర్ఘకాలిక పరిష్కార సూచనలు చేసి ఉన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతులు అధర్య పడవద్దని రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చినారు.ఈ సమావేశం లో ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, అడ్వైజర్లు దొంతి నరసింహ రెడ్డి, రామాంజనేయులు, సుచరిత, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్, హైదరాబాద్, ఆర్డీఓ వెంకటేష్, మెంబర్ సెక్రటరీ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, విత్తన ఉత్పత్తికి సంబంధించిన కంపెనీ రిప్రజెంటేటివ్స్, ఆర్గనైజర్లు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు




**శంకరపట్నం:మార్చి25(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షల నిధులు మంజూరు అవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ రెడ్డి పవన్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సదానందం,మాజీ ఉప సర్పంచ్ అడితం కుమార్,మాజీ సింగిల్ విండో చైర్మన్ కాల్వ పాపిరెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## జమ్మికుంట పట్టణంలోని అంగడి వేలం వాయిదా





**జమ్మికుంట, మార్చి 25( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలో నిర్వహించే అంగడి, తై బజార్ వేలం 27 వ తేది గురువారం వాయిదా పడినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పట్టణంలో అంగడి, తై బజార్ ఫీజులు వసూలు చేసుకొనడానికి బహిరంగ వేలం కమిషనర్ ఆద్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించగా వేలంలో తొమ్మిది మంది మాత్రమే పాల్గొనగా,సరిపడ కోరము హాజరు కాకపోవడంతో వేలం వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.తిరిగి వేలం ఈ నెల 27 గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు.కొత్తగా వేలంలో పాల్గొనే వారు 26 న సాయంకాలం 4 గంటల లోపు మున్సిపల్ కార్యాలయం జమ్మికుంట పేరున ఏదైనా జాతీయ బ్యాంకులో రూ 20 వేల డిడి రుసుము కార్యాలయంలోని పౌర సేవా కేంద్రంలో సమర్పించాలని తెలిపారు.

## న్యాయవాదుల కోర్టు ముందు నిరసన..




**హుజూరాబాద్,మార్చి 25 ( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్, హైదరాబాద్ చెందిన న్యాయవాది ఇజ్రాయిల్ పై పాశవికంగా దాడి చేసి హత్య చేసిన హంతకున్ని కఠినంగా శిక్షించాలని కోరుతూ హుజురాబాద్ బార్ అసోసియషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం విధులను బహిష్కరించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులపై జరిగే దాడులను అరికట్టేందుకు న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, ఉపాధ్యక్షులు బండి రమేష్, న్యాయవాదులు భగవాన్ రెడ్డి విజయా రెడ్డి, ముక్కెర రాజు, లక్ష్మణ మూర్తి,శ్రీధర్ బా బు, బత్తుల తిరుపతి,విక్రం, ముచ్చ దివ్య, భానుకిరణ్, హరికిషన్, రాజేష్, అనిల్, రవి, కళ్యాణ్, శ్రవణ్, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్బంధం దుర్మార్గం..



**-ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సొల్లు శాంత..**

**ఇల్లంతకుంట మార్చి 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసిన ఆశ వర్కర్లు.ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 24 వ.తేదీన రాష్ట్ర ప్రభుత్వం తమకు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఫిక్స్ వేతనం రూ 18 వేలు చెల్లించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,ఎఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశాలకు పదోన్నతులు కల్పించాలని,ఈఎస్ఐ, పిఎఫ్,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాదు కార్యక్రమానికి బయలుదేరిన ఆశాలను అర్ధరాత్రుల్లు అరెస్టు చేయడం,గృహనిర్బంధించడం,హైదరాబాద్ చేరుకున్న ఆశాలపై పోలీసుల చేత లాఠీచార్జి చేసి దాడి చేయించడాన్ని ఆశ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు సొల్లు శాంత తీవ్రంగా ఖండించారు.ఆశా వర్కర్లపై ప్రభుత్వం పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ ఆశా వర్కర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించాలి అలాగే ఆశలకు పని భారం తగ్గించాలి మరియు ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని కోరుతున్నాం.లేనియెడల మండల జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆశ వర్కర్లు కట్కూరి కస్తూరి,తడకపెల్లి అరుణ,విజయ,సా లక్ష్మి,మచ్చ పద్మ,సంతోష,మమత తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు అధికారి నిర్లక్ష్యంతో తల్లి బలి..



**ఇల్లంతకుంట మార్చి 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామానికి చెందిన వ్యక్తి తోడేటి ప్రభాకర్ మా తల్లి అయిన తోడేటి సత్తవ్వ చనిపోవడానికి కారణం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రమేష్ యాదవ్ అని ఆవేదన వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే కందికట్కూరు గ్రామానికి చెందిన తోడేటి సత్తవ్వ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో గోల్డ్ కుదబెట్టి డబ్బులు తీసుకుంది ఆ గోల్డ్ లోను కట్టాలని బ్యాంకు మేనేజర్ ఫోన్ చేయడంతో కొడుకు అయిన ప్రభాకర్ బ్యాంకుకు వెళ్లి మేనేజర్ తో మా తల్లి బాగాలేదు హాస్పిటల్ లో ఉన్నది మేము తర్వాత కడతాము సార్ అనగా మేనేజర్ దురుసుగా మాట్లాడి లేదు ఇప్పుడు కట్టాలి అని నిలదీయడంతో కొడుకు ప్రభాకర్ ఏం చేయాలో తెల్వక అటు తల్లి హాస్పిటల్ లో ఉన్నది ఇటు మేనేజర్ డబ్బులు కట్టాలి కట్టకపోతే మీ గోల్డు వేలం వేస్తామని బెదిరిస్తు అని అనడంతో (1,40,000) లక్ష నలభై వేల రూపాయలు కట్టాలని కొడుకు ప్రభాకర్ తో తెలియజేశారు.ప్రభాకర్ డబ్బులు కట్టిన తర్వాత గోల్డ్ తీసుకపో అని చెప్పి మళ్ళీ తర్వాత మీ అమ్మని తీసుకొని రా అని అనడంతో సార్ మీకు చెప్పాం కదా మా అమ్మ బాగాలేదు హాస్పిటల్లో వెంటిలేటర్ పై ఉన్నది రాలేని పరిస్థితిలో ఉన్నది అంటే మేనేజర్ దురుసుగా మాట్లాడుతూ నాకు అదంతా అనవసరం తీసుకొని రా అంటే ఏం మాట్లాడుతున్నారు సార్ మీరు తీసుకువస్తే మా అమ్మ చనిపోతది.అని ఆవేదనతో అంటే నాకేంది అని మాట్లాడాడని చెప్పారు.న్యాయం కావాలని ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ కి వెళ్లి మేనేజర్ పై ఫిర్యాదు చేయడంతో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ బ్యాంకు మేనేజర్ ను పిలిపించి అడగడంతో మా బ్యాంకు నుండి ఒక అధికారిని ఎంక్వయిరీ పంపించి ఇస్తానని ఇయ్యలేదు అన్నారు.నిండు ప్రాణాన్ని నిర్లక్ష్యంతో తల్లి చనిపోవడంతో కొడుకు ఆవేదంతో మేము ఉన్న డబ్బులు నీకు బ్యాంకు లో కట్టాం సార్ మీరు ఆ గోల్డ్ ఇస్తే అమ్ముకోనైనా నా తల్లిని బతికించుకుంటాను నాకు డబ్బులు అవసరం ఉన్నాయి అన్నా కానీ గోల్డ్ ఇయ్యలేదు అని మళ్లీ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ కి ఫిర్యాదు చేయడంతో ఏమి సహకారం అందలేదని కొడుకు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ నెల 19 తారీఖు నాడు నా తల్లి చనిపోవడం జరిగింది.నా తల్లి చనిపోవడానికి కారణం మేనేజర్ అని డబ్బులు కట్టిన తర్వాత సార్ మీరు రండి ఎంక్వయిరీ చేసుకోండి అని బతిమిలాడిన రాకపోవడంతో గోల్డు ఇవ్వకపోవడంతో నా తల్లి మరణించిందని అని రోదిస్తున్నాడు.ఒక అధికారి అయి ఉండి ఆమె లేకున్నా డబ్బులు కట్టించుకుని దురుసుగా మాట్లాడిన ఆ బ్యాంకు మేనేజర్ పై కఠినమైన శిక్ష విధించాలంటూ అతన్ని సస్పెండ్ చేయాలని పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇచ్చి 3 రోజులు అయిన పట్టించుకుంటలేరు అని సామాన్య ప్రజలకైతే ఒక న్యాయమా మాకో న్యాయమా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న కుమారుడు ప్రభాకర్ ఇప్పటికైనా అధికారులు అతనిపై కఠినమైన శిక్ష విధించి సస్పెండ్ చేయాలని కోరుతున్నాడు.

## ఏప్రిల్ 9 నుండి 1వ నుండి 9వ తరగతి విద్యార్థులకు ఎస్ ఏ 2 పరీక్షలు ప్రారంభం డిఇఓ రమేష్ కుమార్



**మార్చ్ 25 (మన వార్త ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లాలో 1వ తరగతి నుండి 9వ తరగతుల విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్మెంట్-2 పరీక్షలు ఏప్రిల్ 9 నుండి 17 వరకు నిర్వహించబడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకోసం ఒకటి నుంచి తొమ్మిది తరగతి విద్యార్థులకు సమ్మెటివ్ 2 (ఎస్ఏ-2) పరీక్షలు ఏప్రిల్ 9 నుంచి 17 వరకు నిర్వహించేలా రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుల ఉత్తర్వుల ప్రకారం ఈనెల 26వ తేదీ నుండి మండలాల మండల వనరుల కేంద్రాల్లో ఆయా మండలాల్లోని అన్ని యాజమాన్య పాఠశాలలు ఎస్ఏ 2 ప్రశ్న పత్రాలను తీసుకోవాలని సూచించారు.పరీక్షల అనంతరం జవాబుపత్రాలను కూడా వెంటనే మూల్యాంకనం చేసి, ఏప్రిల్ 23న ఫలితాలు వెల్లడించాలని, అనంతరం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి, ప్రోగ్రెస్ కార్డులు అందించాలని డిఇఓ రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 1100 వివిధ మాధ్యమాల పాఠశాలల్లో 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు సుమారుగా 1 లక్షకు పైగా విద్యార్థులు చదువుతున్నారని, వీరందరూ ఏప్రిల్ 9వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఎస్ఏ 2 పరీక్షలకు హాజరయ్యేలా సంబంధిత పాఠశాలలో ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, ఉదయం 9 గంటల నుండి 11:30 గంటల వరకు 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు, ఉదయం 9 గంటల నుండి 11:45 8వ తరగతి వరకు, అదేవిధంగా ఉదయం 9 గంటల నుండి 12 00 గంటల వరకు 9వ తరగతి విద్యార్థులకు సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షలు ఎస్ ఏ 2సమర్థవంతంగానిర్వర్తించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

## స్వర్ణగిరీశునికి ఏకాదశి సందర్భంగా నవ కలష పంచామృతాభిషేకాలు...

**-కన్నుల పండుగగా శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణోత్సవం.**
**-శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరీశుని దివ్య రథోత్సవం.**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఏకాదశి సందర్భంగా నవ కలుష పంచామృతాభిషేకాలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మేళతాళాలతో మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాల మంగళ ధ్వనుల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరీశునికి సాయంత్రం 7 గంటలకు దివ్య మంగళ రథోత్సవాన్ని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన స్వర్ణగిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి శ్రవణ నక్షత్రం సందర్భంగా వందలాది మంది భక్తుల నడుమ ఘనంగా రథోత్సవం నిర్వహించారు. సాయంత్రం సంధ్యా సమయమునందు ఉభయ దేవేరులతో కూడిన శ్రీ స్వామి వారిని స్వర్ణభరణాలతో అలంకరించి రథం మీద అధిరోహింపచేశారు. అనంతరం భక్తుల జయ జయ ధ్వనుల నడుమ గోవింద నామస్మరణలతో స్వర్ణ గిరులు దద్దరిలేలా స్వామీ వారికి తిరు మాడ వీధులలో ఊరేగిస్తారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ఇండ్లు లేనివారికి ఇండ్లు కట్టించడమే లక్ష్యంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు



**కల్వకుర్తి. మార్చి 25.మన వార్త ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో కళ్యాణ్ కార్ కాళోజి తండ్రి రామోజీ మరియు కి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఇండ్ల నిర్మాణం అసంపూర్తి గా ఉన్న ఇండ్ల నిర్మాణంలో భాగంగాఈరోజు నిరుపేద కుటుంబాలకు ఫినిషింగ్ కొరకు సిమెంట్ కోసం మాజీ తాజా మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ స్థానిక జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఇప్పించడం జరిగింది.తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా సిమెంటు ఇవ్వడం జరిగింది.కళ్యాణ్ కార్ కాళోజి తండ్రి రామోజీ సభ్యులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల్ వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకట్రావుపేట్ మాజీ సర్పంచ్ హైమావతి. రమేష్.బిఆర్ఎస్ అధ్యక్షుడు కళ్యాణ్ కార్ రాజు. మాజీ వార్డ్ నెంబర్ విష్ణు. మాజీ వార్డ్ నెంబర్ అసత్. పాండు. అశోక్. మాజీ ఉపసర్పంచ్ చప్పిడి చంద్రయ్య. గ్రామ పెద్దలు చంద్రశేఖర్.ఎల్లయ్య. తోట శీను.వరికుప్పల ఈదయ్య. జాంగిర్.ఐలయ్య.అష్రాఫ్ రాఘవేందర్. గౌర్ల లింగం. తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కోరపల్లి పాఠశాల విద్యార్థి ఎంపిక



**జమ్మికుంట, మార్చి 25( మన వార్త ప్రతినిధి):**
హ్యాండ్బాల్ అసోసియేషన్ తెలంగాణ ఆద్వర్యం లో హైదరాబాద్ ఎల్బి స్టేడియం లో జనవరి 9 న జరిగిన సెలెక్షన్ ట్రయాల్స్ లో జమ్మికుంట మండలం కొరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థినీ ఇంజం రీతిక అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు జిట్టబోయిన శ్రీను ఫిజికల్ డైరెక్టర్, తెలిపారు. ఈ నెల 26 నుండీ 29 వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో కేడీ సింగ్ బాబు స్టేడియం లో జరిగే 47 వ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిడిదొడ్డి సమ్మయ్య, ఉపాద్యాయ బృందం రాజయ్య , దేవదాస్, ప్రకాష్, శ్రీనివాస్,నరహరి, రాజు, రవికాంత్ రాజ్, శ్రీనివాసరెడ్డి, పద్మ, సంపత్, శ్రీమాన్,గీత గ్రామప్రజలు క్రీడాకారులు అభినందించారు.

## నవోదయ సీటుకు శ్రీవాణి స్కూల్ నుండి ఎంపికైన విద్యార్థిని..




**ఇల్లంతకుంట మార్చి 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలంలోని శ్రీవాణి స్కూల్లో చదువుకుంటున్న రాళ్ల బండి ధనుష్య అనే విద్యార్థిని చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు వచ్చినట్లు ప్రిన్సిపల్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆనంద్–మౌనిక అభినందనలు తెలియజేశారు.

# ఆర్డీవో పరిశీలణ..



**జమ్మికుంట, మార్చి 25( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 274 /75/76 గల నెంబర్ లలో గతంలో నివేదన స్థలాలను ఆర్డీఓ రమేష్ బాబు మంగళవారం పరిశీలించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 274 /75/76 గల నెంబర్ లలోని నివేషణ స్థలాలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు  కేటాయించారు. ఇట్టి స్థలంలో స్తోమతగల వారు ఇళ్ళను నిర్మాణం చేపట్టారు. ఇట్టి స్థలాలను తిరిగి ప్రభుత్వం డంపింగ్ యార్డ్ కు అనుమతించడంతో మునిసిపల్ వారు  నిరుపేద నీవేషణ స్థలాలలో డంపింగ్ యార్డ్ గా మార్చుకొని  చెత్తను డంప్ చేస్తున్నారు. సదరు బాధితులు గత సంవత్సరం నుండి మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతూ డంపింగ్ యార్డును తొలగించి  తమకు కేటాయించిన స్థలాలను వారికి ఇవ్వాలని తమ గోడును వెల్లబుచ్చుకుంటున్నారు. ఇందులో భాగంగా బాధితులు సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు హుజూరాబాద్ డివిజన్ ఆర్డీవో ఎస్ రమేష్ బాబు మంగళవారం విచారణ చేపట్టారు. ఆర్డిఓ పరిశీలనకు వస్తున్నట్టు తెలుసుకున్న సదరు బాధితులు డంపింగ్ యార్డ్ కు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆర్డీవో వద్ద తమ బాధను వివరించారు. దీనిపై ఆర్డిఓ ఎస్ రమేష్ బాబు స్పందిస్తూ ప్రతి ఒక్క బాధితునికి న్యాయం జరిగేలా చర్యలు చేపడుతామని ఇందులో డంపింగ్ యార్డ్ కు ఎంత భూమిని కేటాయించారో మిగతా వాటికి ఎంత స్థలాన్ని కేటాయించారు. క్షుణ్ణంగా పరిశీలించి దీనిపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్క బాధితునికి శాశ్వత పరిష్కారం చూపుతామని  హామీ ఇచ్చారు. ఆర్డిఓ వెంట జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, రెవిన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు మున్సిపల్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నభా నటేష్ అందాల రచ్చ..



కన్నడ బ్యూటీ నభానటేష్ బ్రేకుల్లేకుండా దూసుకుపోతోంది. చాలా కాలంగా తెలుగు సినిమాల్లో ఈ బ్యూటీ కనిపించట్లేదు. అప్పట్లో తెలుగులో ఓ తుఫాన్ లాగా దూసుకొచ్చింది. ఎంత స్పీడుగా సినిమాలు చేసిందో అంతే స్పీడుగా టాలీవుడ్ నుంచి కనుమరుగైపోయింది. ఎందుకంటే చేసిన సినిమాల్లో హిట్ల కంటే ఫ్లాపులే ఎక్కువగా ఉన్నాయి. అందుకే ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. ఆ తర్వాత కన్నడ ఇండస్ట్రీలోనే సినిమాలు చేస్తూ బిజీ అయిపోయింది. మధ్యలో బాలీవుడ్ లో సినిమాలు చేసేందుకు ట్రై చేసినా అక్కడ ఆమెకు అనుకున్న స్థాయిలో ఛాన్సులు రాలేదు. కానీ తాజాగా మళ్లీ సోషల్ మీడియాలో రెచ్చిపోయింది. బాలీవుడ్ ను టార్గెట్ గా పెట్టుకున్నట్టు ఉంది. అందుకే భారీగా అందాలను ఆరబోస్తూ రెచ్చిపోతోంది. తాజాగా లెహంగాలో దుమ్ము లేపింది. ఇందులో తన నడుము అందాలతో పాటు ఎద పొంగులు మొత్తం బయటపెట్టేసింది. నాటు అందాలను ఘాటుగా చూపించేయడంతో కుర్రాళ్లు అల్లాడిపోతున్నారు. ఇంకేముంది ఈ ఫొటోలు క్షణాల్లోనే వైరల్ అవుతున్నాయి. నభా నటేష్ అంటే ఆ మాత్రం ఉండాల్సిందే అంటూ కామెంట్లు పెడుతున్నారు ఆమె అభిమానులు. ఈ ఫోజులు ఇప్పుడు సోషల్ మీడిమాను కూడా ఊపేస్తున్నాయి. మరి ఇంతగా ఆరబోస్తున్నందుకు అయినా ఆమెకు మంచి అవకాశాలు రావాలని ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. నభా నటేష్ అందాల కష్టాలు ఆమెకు ఏ మేరకు ఛాన్సులు తెస్తాయో చూడాలి.

## ఆలయఫౌండేషన్ సహకారంతో బాధితుని జైపూర్ ఫుట్ అందజెత..



**జమ్మికుంట, మార్చి 25( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిదిలో అంబేద్కర్ కాలానికి చెందిన వడ్లూరి పోచయ్య అనే కార్మికుడు ప్రమాదవశాత్తు తన కుడికాలు కోల్పోయి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో శ్రీ భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో తనకు జైపూర్ ఫుట్ ను అందించారు. గత పది సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలో విద్యా, వైద్యం మరియు ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నాము మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వుండి జన్మభూమి పై మమకారంతో నిరుపేదలకు సేవ చేయడం సంతోషంగా ఉందని ఆలయఫౌండేషన్ పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల నాయకులు



**జమ్మికుంట, మార్చి 25( మన వార్త ప్రతినిధి):**
ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు చేపట్టిన "సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి" కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల నాయకులు పాల్గొన్నారు. మంగళవారం రోజున ఢిల్లీ జంతర్ మంతర్ లో మార్చ్ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, నిరుద్యోగుల పక్షాన ఉద్యోగం ఇవ్వండి కానీ సంకెళ్ళు కాదు అంటూ నినాదాలు ఇచ్చి పార్లమెంటు ను ముట్టడి చేశారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం నియంతృత్వం పరిపాలనకు వ్యతిరేకంగా, అన్ని రాష్ట్రాల నుండి యూత్ కాంగ్రెస్ నాయకులు వేలాదిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్తుకు బానిసలుగా మార్చి నిరుద్యోగ జీవితాలతో ఆటలాడుద్దొని హెచ్చరించారు. బీజేపీ నియంతృత్వ పోకడలకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ మరియు ఇంచార్జి కృష్ణా అల్లవారు ఆదేశాల మేరకి తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సురభి త్రివేది ఆధ్వర్యంలో ఢిల్లీలో జరగిన "సంసద్ ఘోరావ్" పార్లమెంట్ ను ముట్టడి చేసి యువజన కాంగ్రెస్ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో  యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ వెంట ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకొత్తగూడెం అర్బన్ ప్రాజెక్ట్ కి కొత్తగా వచ్చిన సిడిపిఓ పద్మశ్రీ నీ
## మర్యాదపూర్వకంగా కలిసిన సిఐటియు జిల్లా నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 25 ( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐసిడిఎస్అర్బన్ ప్రాజెక్ట్ కొత్తగా వచ్చిన పద్మశ్రీసిడిపిఓ నీ మర్యాదపూర్వకంగా కలిసి న సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్ కళావతి. కే శైలజ. బి మాధవి. రమాదేవి. అనిత. మరియు అంగన్వాడి టీచర్లు ఆయాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అప్పు ఎప్పుడైనా నిప్పే!



ఈ రోజుల్లో అప్పు చేయని వాళ్ళు చాలా తక్కువ. మరీ మధ్యతరగతి వాళ్ళు అవసరాల కోసం అప్పులకై తిప్పలు పడతారు. ఒకవేళ అప్పు దొరికినా దానిని తీర్చడం మరో ఎత్తు. ఈ కసరత్తు మీదనే పొన్ మాన్(%జూశీఅమ్ఖఅ వీశీజఱవ%) సినిమా రూపుదిద్దుకుంది. ఇదో మళయాళ సినిమా. జియో హాట్ స్టార్ వేదికగా తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా లభ్యమవుతుంది. జ్యోతిష్ శంకర్ దీనికి దర్శకత్వం వహించారు. ప్రముఖ మళయాళ నటుడు బసిల్ జోసెఫ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా ఓ ఫ్యామిలీ డ్రామా. కాని జీవితంలో నగదు లేదా డబ్బు రూపేణా అప్పు చేసిన ప్రతివారు చూడవలసిన సినిమా. అలా అని ఇదేదో మెసేజ్ ఓరియంటెడ్ సినిమా కాదు, ఓ ఫ్యామిలీ థ్రిల్లింగ్ డ్రామా అని చెప్పుకోవచ్చు. ఇక పొన్ మాన్ కథ విషయానికొస్తే కేరళ రాష్ట్రంలోని తీర ప్రాంతమైన కొల్లాంలో బ్రూనో అనే వ్యక్తి తో ఈ కథ మొదలవుతుంది. చెల్లెలు స్టెఫీ, తల్లితో పాటు ఓ చిన్న కుటుంబం బ్రూనోది. సంపాదన లేకున్నా రాజకీయలపై ఇష్టంతో ఓ పార్టీలో చేరతాడు బ్రూనో. తన నోటి దురుసుతనం వల్ల పార్టీ నుంచి సస్పెండ్ కూడా అవుతాడు. బ్రూనో తల్లి స్టెఫీకి త్వరగా పెళ్ళి చేయాలన్న తాపత్రయంలో పక్క ఊరిలోని మరియానోతో 25 సవర్ల బంగారం కట్నకానుకాలు ఇచ్చే విధంగా సంబంధం కుదురుస్తుంది. స్టెఫీ మరియానో కరుడుగట్టిన రౌడీ. స్టెఫీ వేసుకున్న బంగారం అప్పుకు తెచ్చిందన్న విషయం అత్తవారింట్లో ఎవరికీ తెలియదు. ఈ సమయంలో అజేష్ తన బంగారం స్టెఫీ నుండి తీసుకోగలడా లేదా అన్నది మాత్రం పొన్ మాన్ చూస్తేనే తెలుస్తుంది. ఈ సినిమా మొత్తం థ్రిల్లర్ జోనర్ తో ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ లో నడుస్తుంది. అప్పు తీసుకునే ప్రతి వాళ్ళూ తీసుకునేటపుడు బరువుగాను తిరిగి ఇచ్చేటపుడు బాధ్యతగాను ఉంటే ఏ సమస్యా ఉండదు. అలా కాని పక్షంలో ఈ సినిమాలో చూపిన ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వర్త్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్.